వాస్తవ శాస్త్ర దర్శనము



తృతీయ సంచిక

- పళ్ళావఝుల శ్రీరామకృష్ణ శర్మ



సప్తపది

వివాహము, పాణిగ్రహణము, సప్తపది, పరిణయము ఇలాంటి మాటలు పర్యాయపదాలుగా ఉండి సంస్కారవంతమైన స్త్రీ, పురుష కలయికకు దోహదపడే వారధి లాంటిది వివాహ వ్యవస్థ. మన లని ఒక ఒడ్డు నుండి మరొక ఒడ్డుకు చేర్చడం అన్నమాట. అలాంటి దే వివాహ విధి.

ఇతర దేశములవలె కాక మనభారతీయదేశమునందు అనేక చక్కని విధివిధానాలు ఏర్పరచ బడ్డాయి. మనదేశమునందు ఉన్నంత జ్ఞాన సంపద ఇతర దేశములందులేదు. అయితే విషయాలను చెప్పేవారు కాని ఆచరించేవారుకాని తక్కువగా ఉండడంవలన చాలావిషయాలు మరుగునపడడం జరుగుతున్నది. ప్రభుత్వము కూడాసాంప్రదాయ విద్యను నేర్పకపోవడంచే భారతీయ విద్యావిధానం పతనమవుతున్నది.

ఇప్పటివరకు ఎలాఉన్నా ఇకనుండైనా చెప్పేవారు ఆచరించే వారు పెరిగితే మన భారతీయ మహర్షులు మనకు నేర్పిన నడ వడికకు దోహదం చేసినవారమవుతాం. మహర్షులు ప్రతిపా దించిన అనేక శాస్త్రీయ అంశాల వల్ల ఆరోగ్యమును, శాంతిని, క్షేమమును కలిగి మన తరువాత తరాలవారికి మార్గదర్శకులుగా దిశానిర్దే శకులుగా మనమే ఉంటామనడంలో ఎట్టి సంశయము లేదు. మహర్షులు మానవ జాతికి ప్రతిపాదించిన ప్రతీ సూత్రము విశేష మైనవే. అట్టి వాటిలో వివాహము ప్రధానమైనది. బ్రహ్మచారి, గృహస్థు, సన్యాసము, వానప్రస్థము అని నాలుగు ఆశ్రమ ధర్మాలు. వాటిలో ప్రధానమైనది గృహస్థాశ్రమ ధర్మం. ఇది మిగిలిన ఆశ్రమాలవారిని పోషించుముఖ్యసాధనము.-ఈ గృహస్థాశ్రమ ధర్మానికి వివాహం అతిమఖ్యఘట్టము. మనంఆచరించే కర్మలుపదహారయితే ఆ కర్మలకు మూలము వివాహము. అటువంటి వివాహసూత్రములను శాస్త్రీయబద్ధముగా మీకందించాలనే తలంపుతో మీకందించుచున్న కరదీపికను వివాహంలో అంతర్భాగమైన **సప్తపది** అనే పేరుతో వెలువరించుట జరుగుతున్నది.

వివాహము చేసుకొనే పురుషునకు వరుడు, (పెండ్లికుమారుడు) అని పేరు.

వివాహము చేసుకొనే స్త్రీ కి వధువు, (పెండ్లికుమార్తె) అని పేరు.

వర లక్షణము : బంధువులుగలవాడు, మంచిగుణములు కలవాడు, మంచి జ్ఞానము కలిగిన వాడు, శాస్త్రములందు చెప్పిన గుణములు కలవాడు, సాధు స్వభావము కలవాడు మొదలగు విశేషగుణ సంపన్నుడు అయి ఉండవలెను.

వధువు లక్షణము : బంధువులు,మంచిగుణములు కలది,జ్ఞానము కలిగినది, శాస్త్రములందు చెప్పిన గుణములు కలది,సాధుస్వభావము కలది, రోగములు లేనిది మొదలగు విశేష గుణసంపన్నవతి అయి ఉండవలెను. (ఇంకనూ వధూవరులకు అనేక గ్రంధములయందు విశేష లక్షణములు చెప్పబడినది. పెద్దలచే గ్రహించవలెను).

ఏది ఏమైననూ ఇద్దరూ మంచివారై ఉండవలెను. నిత్యమూ ఉదయమునే లేవవలెను. స్నానమాచరించి దేవతాపూజను చేయ వలెను. తదుపరి ఇతర కార్యములను చేసుకోవలెను ఇతరులను పెద్దలను గౌరవించవలెను. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవ లెను. సహాయము కోరి వచ్చిన వారికి లేదనకుండా తగు రీతిన సాయ మందించవలెను. అనారోగ్యము కలిగించు వస్తువులను, ఆహార మునకు దూరముగా నుండవలెను.

వివాహము - విధానము

1. స్నాతకము 2. పానకాలు 3. విఘ్నేశ్వరపూజ 4. పుణ్యాహవాచనం 5. రక్షాబంధన పూజ 6. కన్యావరణ 7. మధుపర్కప్రాశన 8. వరపూజ 9.కన్యాదానం 10. సుముహూర్తం 11.మంగళ సూత్రధారణ 12.తలంబ్రాలు 13. బ్రహ్మముడులు 14. మాలాధారణ 15. అగ్నికార్యం 16.లాజ

హోమము 17. పాణిగ్రహణం 18. సప్తపది 19. అప్పగింతలు 20. ఆశీర్వచనము 21. మంగళహారతి 22. ఇతర విషయాలు.విధానములో కొద్దిపాటి బేధాభిప్రాయములున్ననూ ఇవే సూత్ర ములు అందరకూ ఉండును. క్రియా భాగములో కూడా తారతమ్యము లుండును. అయిననూ అన్నీ శాస్త్ర బద్ధములే.

వేదము ఒకే విధానము రూపొందించునప్పుడు బ్రాహ్మణులకు ఒకలాగ, క్షత్రియులకు ఒకలాగ, వైశ్యులకు ఒకలాగ, శూద్రులకు ఒకలాగ తంతులను విడదీయుట, కొన్నిఉండుట, లేకుండుట ఎంత వరకూ సమంజసమో ...!

1.స్నాతకము: స్నాతకము అనగా వివాహమునకు సిద్ధ పడుట అని అర్థము. అంతకు ముందు బ్రహ్మ చారిగా ఉంటూ వేదమును అధ్యయనం చేస్తూ, స్వశక్తిచే ధనమును సంపాదిస్తూ ఉండుట జరు గుతుంది. (వేదార్హత అన్ని కులముల వారికి ఉన్నది).

బ్రహ్మచర్యము పాటించే సమయంలో అద్దము చూసుకొనుట, దువ్వెన ఉపయోగించుట, పౌడరు, సెంటు వాడుకొనుట, క్షవరము చేయించుట మొదలైనవి చేయరాదని శాస్త్ర నిర్ణయము. అయితే వివాహమునకు సిద్దపడే సమయంలో స్నాతక వ్రతమును ఆచరించి, ప్రాయశ్చిత్తమును గావించి బ్రహ్మ చర్యమును విడిచి పై చెప్పిన అలంకార వస్తువులను వాడవచ్చును. దీనికి గురువు అనుమతి తప్ప నిసరి. ఈ స్నాతక వ్రతము ప్రస్తుతము బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులకు మాత్రమే ఉన్నది. బ్రాహ్మణులకు పూర్తిగాను, మిగిలిన వారికి అసం పూర్తిగాను ఉన్నది.

కొన్ని ప్రాంతాలలో ఇతరులకు కూడా ఉన్నది. అయితే ఈ స్నాతక వ్రతమును వేదాధ్యయమును చేసేవారికే తప్ప ఉద్యోగము చేసే వారికి ఏ కులమునందైనా చేయరాదు. బ్రహ్మచర్య వేదవ్రత విసర్జన అని కదా మంత్రం. అందుచే ప్రస్తుతము వేదపఠనము చేసే వారికి మాత్రమే స్నాతకవ్రత యోగ్యత ఉన్నది. స్నాతక సమయంలో గృహస్థ ధర్మం స్వీకరించుటకు గొడుగు కర్ర చెప్పులు ధరించి కాశీ మొదలగు దేశ యాత్రలకు పోవు చుండగా మార్గ మధ్యమునందు పలకరించే వారితో నేను బ్రహ్మచర్య, వేద వ్రతములను చేసినాను, కాశీ యాత్రకు పోవుచున్నాను అని అంటారు. అప్పుడు వరుని యొక్క గుణములు పరిశీలించి ఆశక్తి గల పిల్ల తండ్రి ఓయీ వరుడా అలంకార సహితమైన నా కుమార్తెను నీకు ఇచ్చెదను, పెళ్ళి చేసుకుని అగ్నిహోత్ర సహితుడవై మా ఇంటికి రమ్ము అని అంటాడు. ఈ విధానమే కాశీయాత్రగా చెబుతారు. కొందరిలో బావమరిది పెళ్ళికి ముందుగా వరునికి కాళ్ళు కడిగి, బెల్లము తినిపించే ఆచారముగా ఉన్నది.

(అమ్మాయి తండ్రి కాకుండా పెండ్లి కుమారుడే, పెండ్లి కుమార్తెను వెతుకుట శాస్త్ర నిర్ణయము.)

2.పానకాలు: అమ్మాయి తండ్రి, అబ్బాయి వైపు పెద్దవారిని కూర్చోపెట్టి గంధ పుష్పాదులచే పూజించి వివాహము నకు దూరమునుండి విచ్చేసి నందుకు మీకు ఇదే మా ఆహ్వానం అని ప్రయాణశ్రమను ఉపసించుటకు బెల్లం, మంచినీరు, మిరియాలపొడి కలిపిన ఈ తీర్థమును స్వీకరించండని పానకం యిచ్చి పెండ్లి పందిరి వద్దకు ఆహ్వానించవలెను. ఇరువురి శుభలేఖలు చదువుట కలదు. ఈ క్రియ ఆచార వ్యవహారము మాత్రమే. అయితే దూరము నుండి వచ్చిన వారికి సేదదీరుటకు ఈ క్రియ ఉపయోగించుట మన పెద్దల విధానము.

3. విఘ్నేశ్వరపూజ: సకల కార్యములు ఏ విధమైన ఆటంకములు లేకుండా విఘ్నేశ్వరుని పూజించుట ఆచారము. ముందుగా పెండ్లికుమార్తె ను, తల్లిదండ్రులను కూర్చోబెట్టి విఘ్నేశ్వర పూజను ఆచరిం చవలెను. ఇట్టి సమయంలో అమ్మాయి తల్లిదండ్రులు మా కుమా ర్తెకు వివాహం చేస్తున్నాం కనుక మా కార్యములన్నీ కూడా ఏ విధమైన ఆటంకములు లేకుండా నిర్విఘ్నముగా ముందుకు సాగించు మహానుభావా అని పూజిస్తారు.

4. పుణ్యాహవాచనం: శరీర శుద్దికొరకు, వంశవృద్ధి కొరకు అభ్యుదయార్థము నకు స్వస్తి పుణ్యాహవాచనము చేస్తారు. అంటే మంచి వైన వాక్కులతో వేదమంత్రములతో సకల నదులను, సకల సముద్రములను, నీటియందు ఆవాహనము చేసి పూజించి తదుపరి ఆ నీటిని జల్లుకొందురు. దీని ద్వారా శరీరశుద్ధిఏర్పడి పూజా కార్యములకు అర్హత కలుగు తుంది. మూడు కలశలతో(గ్లాసులు

లేక చెంబులు) ఈ కార్యాన్ని చేయిస్తారు. పుణ్యాహ తీర్థమును స్వీకరించుట శుభము కలుగును. మండు వేసవి కాలము నాడు శాస్త్రీయ పద్ధతిలో పుణ్యాహవాచన ము చేస్తే వర్షము పడును. అనుభవ సిద్ధము.

5.రక్షాబంధన పూజ : కన్యాదాత కుమార్తె ఆయుష్యాభివృద్ధి కొరకై శరీర రక్షణ కొరకు కంకణములకు పూజలు చేసి అమ్మాయి ఎడమచేతికి కడతారు. తదుపరి అమ్మాయిని బుట్టలో కూర్చుండబెట్టి గౌరీపూజను చేయిస్తారు. పూర్వము 8 సం॥ కన్యకు వివాహం చేసేవారు కనుక బుట్టలో కూర్చోబెట్టేవారు. అయితే ప్రస్తుతం 20 సం॥ దాటిన తరువాత వివాహం చేస్తున్నారు కనుక బుట్టలో కూర్చోబెట్టే అవసరం లేదు. మేనమామలు బుట్టనుమోయుటఆచారముకలదు.

అబ్బాయితో విఘ్నేశ్వరపూజ,పుణ్యాహవాచనం, రక్షాబంధన పూజాధారణ పెండ్లి మండపంలో చేయిస్తారు.

6.కన్యావరణ : అబ్బాయి రక్షాబంధనధారణ చేసిన తరువాత తన మిత్రు లను తన గురించి తెలిసిన వారిని, ఇంటి పురోహితులను పిలిచి **"మదర్థం కన్యాంవృణీధ్వమ్"** అని నేను గృహస్థాశ్రమ ధర్మమును నిర్వర్తించుటకు కన్యను వెతకండి అని వరుడు చెప్పి, పై చెప్పిన వారికి దారి ఖర్చులకు ధనమును ఇచ్చి పంపుట.దీనినే కన్యావరణము అందురు.ప్రయాణమై వెళ్లే వారికి మార్గమధ్యమున ఏవిధమైన ఆటంకములు కలుగకుండా ఇంద్రునిస్తుతించవలెను.

ప్రవర :కన్యాదాత వద్దకు వెళ్లి అబ్బాయి యొక్క తండ్రి,తాత,ముత్తాతల వివరాలను చెబుతారు. తరువాత అమ్మాయి యొక్క తండ్రి, తాత, ముత్తాతల వివరాలను చెబుతారు. దీనినే ప్రవర అంటారు. ఇది అన్ని వర్గాల వారికి ఉన్నది. దాని వివరాలు చూడండి.

అబ్బాయి వైపు : చతుస్సాగరపర్యంతం గోబ్రాహ్మణేభ్య శుభంభవతు,కాశ్యప,ఆవత్సర, నైధ్రువేతిత్రయార్షేయ ప్రవరాన్విత కాశ్యపస గోత్రః 1) రాజారాం శర్మ నప్త్రే అనగా కాశ్యపస గోత్రంలో జన్మించిన రాజారాంశర్మ గారి మునిమనవడు అనిఅర్థం.

2) రాజారాం శర్మ పౌత్రాయ - అనగా సీతారాంశర్మ గారి మనవడు అని అర్థం.

3) రాఘవరాం శర్మ పుత్రాయ అనగా - రాఘవశర్మ గారి కొడుకు అని అర్థం.

4) రామః నారాయణ స్వరూపాయ వరాయ అనగా కాశ్యపస గోత్రంలో జన్మించిన రామ అనే వరుడు అని అర్థం.

అమ్మాయి వైపు : చతుస్సాగర పర్యంతం గోబ్రాహ్మణేభ్య శుభంభవతు, వైశ్వామిత్ర,అఘమర్షణ, కౌశిక త్రయార్షేయ ప్రవరాన్విత కౌశికస గోత్రః

1) నారాయణ శర్మ నప్త్రీం అనగా కౌశికస గోత్రంలో జన్మించిన నారాయణశర్మ గారి మునిమనవరాలు అని అర్థం.

2) విష్ణు శర్మ పౌత్రీం అనగా కౌశికస గోత్రంలో జన్మించిన విష్ణుశర్మ గారి మనవరాలు అని అర్థం.

3) రామ శర్మ పుత్రీం అనగా కౌశికస గోత్రంలో జన్మించిన రామశర్మ గారి కుమార్తె అని అర్థం.

4) సీతాః నామ్నీం కన్యాం అనగా కౌశికస గోత్రంలో జన్మించిన సీత అనే కన్య అని అర్థం.

ఇలాఎవరెవరి సంతానమో ఆయాకుటుంబ విషయాలుతెలుస్తాయి.వారి వంశచరిత్ర తెలుస్తుంది. ఏ ఋషిసంతతో తెలుస్తుంది. వరుని వివరములు తెలిపి, వధువువివరములు తెలుసుకుని అప్పుడు సంబంధము నిశ్చయించుకొందురు. ఆ తరువాతే మిగతాతంతుజరుగును.

7.వరపూజ: పెండ్లి కుమారునిపశ్చిముఖంగా కూర్చుండబెట్టి నారాయణస్వరూపుడుగా భావించి కన్యాదాత ఆసనము వేసి, అక్షతలు తో పూజించ వలెను. వరునకు మంచినీటితోను,ఆవుపాలతోను ముందుగా కుడికాలును తదుపరి ఎడమకాలును పాడి లేకుండగా కడుగవలెను.ఆ కడిగిన నీటిని కన్యాదాతలు వారి శిరస్సుపై చల్లుకోవలెను.(ప్రాంతీయ ఆచారమును బట్టి అమ్మయికి కాళ్ళు

కడుగుట ఉన్నది,అయితే శాస్త్ర ప్రకారము అబ్బాయికి మాత్రమే కాళ్ళు కడగవలెను). తదుపరి అబ్బాయి కాళ్ళకు పారాణి అలంకరించవలెను.నూతన వస్త్రములను వరునకు అత్తమామలు ఇచ్చెదరు.ఈ సందర్భంలో గంధాలంకరణ, యజ్ఞోపవీతధారణ చేస్తారు.అన్ని వర్గాలవారికి యజ్ఞోపవీత ధారణ ఉన్నది.

8.మధుపర్కప్రాశన : మధుపర్క మనగా మధువుతో (తేనెతో) కూడినది. అతిథి, ఋత్విక్కు, రాజు,శ్వశురుడు,వరుడు (వరుని గురువు, తండ్రి మొదలగువారు)వచ్చినప్పుడు తేనె,పెరుగు భక్షించుటకు ఈయ వలెను. బెల్లం,తేనె,పెరుగు-వేపుడు బియ్యం,పేలాలపిండి గలిపి కూడా ఈయవచ్చును. పై పదార్థములు వీలునుబట్టి వాడవ చ్చును. మధువును ఒక పాత్రలో నుంచి దానిపై మరొక పాత్రను ఉంచి దర్భతో పాత్రపైన **" మధుపర్కో, మధుపర్కో, మధుపర్కః "** అని 3 సార్లు చెప్పవలెను. అట్టి పదార్ధమును మంత్రములతో అభిమంత్రించి వరునిచే కన్యాదాత తినిపించవలెను.

"యన్మధునో మధవ్యం పరమ్ మన్నాద్యం వీర్యమ్" అనే మంత్రమును చెప్పవలెను. అనగా ఈ పదార్ధము తినుట వలన సంతానోత్పత్తికి అవసరమయ్యే వీర్యోత్పత్తికి బలము చేకూ ర్చును, ఈ వీర్యము చేత నేను పరముడను, అన్నాదుడను, వీర్యవంతుడను అగుదును అని భావము.ఒకసారి మంత్ర సహిత ముగాను 2 సార్లు మామూలు గాను భుజింపవలెను. ఈ కార్యక్రమంలో ఆవును బాధించక విడిచి పెట్టవలెనని సూత్రమున్నది. ప్రకృతము ఆచరణ యందు లేదు.

9.కన్యాదానం : కన్యనుదానం చేయుటను కన్యాదానమందురు.8 సం॥ వయ సున్న ఆడబిడ్డను కన్య అంటారు.అష్టవర్షా భవేత్ కన్యా అనే సూత్రముగా 8 సం॥లకు వివాహం చేసేవారు. అయితే భారత ప్రభుత్వం వారు 18సం॥లకు పైన వివాహ వయస్సు నిర్ధారణ చేసారు. అందుచే కన్యాదానము అనే దాని కన్నా వధువు లేక యువతీ దానము అంటే ఎలాఉంటుందో ఒక్కసారి ఆలోచించండి.

ప్రస్తుతము కన్యాదానమనే పేరుతోనే వ్యవహరిస్తున్నాం గనుక వయస్సుతో నిమిత్తంలేక కన్యాదానం గురించి తెలుసు కుందాం. కన్యాదాత సంకల్పం చేసి మా పితృదేవతలు నరకం నుండి ఉత్తీర్ణతను పొంది పుణ్యలోకముల నివాసము కొరకు తమింట అనగా వరుని యొక్క కుటుంబమునందు ధర్మబద్ధమైన సంతానం కలుగుట కొరకు నేను కన్యాదానం చేస్తున్నాను అని సంకల్పము చేయవలెను.

16 మహాదానాలలో కన్యాదానము ఒకటి.అటువంటి గొప్పదైన కన్యాదానం చేస్తున్నాం గనుక సామాన్య సంకల్పము గాక విశేషమైన సంకల్పమును చెప్పవలెను. దీనికే మహా సంక ల్పము అని పేరు.వివాహం అనేది జీవితంలో ముఖ్యసంస్కారం పిల్లనిచ్చే వ్యక్తి వెనుక 10 తరాలు ముందు 10 తరాలు దాత యొక్కతరము వెరసి 21 తరాలు కన్యాదాన సత్ఫలాన్ని అనుభవిస్తారు కనుక మహా సంకల్పము చెప్పవలెను. విష్ణు ప్రీతి కొరకై చేయబడిన ఆ కన్యాదానం ద్వారా "మయాసహ దశ పూర్వేషాం దశాపరేషాం మద్వంశానాం శ్వాత బ్రహ్మలోక నివాస సిద్ధ్యర్థం" నాతో పాటే

ఈ మహాసంకల్పంలో భూమినుండి అధో లోకాలు, ఊర్ధ్వలోకాలు భూమియొక్క విశేషాలు, పుణ్యతీర్థాలు, పుణ్య క్షేత్రాలు,సప్త సముద్రాలు, మహానగరాలు, రాష్ట్ర దేశముల పేర్లు, భాషలపేర్లు, ఖండాలు, భూమ్యాధి విస్తీర్ణము, అరణ్యములు, కొండల గురించి యంత్ర రాజములు, భూమికి నలు దిక్కులా ఉండే విశేషాలు యక్షులు, కుబేరులు నివాసముండే స్థానాలు, దశావతారాలు, ఋషులు, మునులయొక్క విశేషాలు బ్రహ్మయొక్క విశేషాలు కల్పములు, మన్వంతరాలు, యుగముల సంవత్సర ప్రమాణాలు అందు గడిచిన సంవత్సరాలు, శకములు,మానాలు.

ఇప్పటివరకూ పరిపాలన చేసిన వారి గురించి చెబుతూ ప్రస్తుత కన్యాదానము చేసే సమయానికి ఉండే తిధి,నక్షత్ర, వారాదుల గురించి చెబుతారు. అంతే కాకుండా దాతయొక్క శరీరగత దోషమును పోవుటకు ప్రత్యేక సంకల్పమును చెబు తారు.ఇంకా భూమి నుండి - చంద్ర,సూర్య, ధృవ మండల ములు వరకు నువ్వులు, ధాన్య ము,మినుములు ఒక్కొక్కటీ పేరుస్తూ వెళితే అన్ని సం॥లు మా

పెద్దలు బ్రహ్మలోకాది నివాసం లో ఉండాలని,అనేక యాగములు 100 సార్లు చేసిన ఫలం కలగాలని నేను ఈ మహాసంకల్పాన్ని చెబుతూ కన్యాదానం చేస్తున్నాను అని కన్యాదాత సంకల్పించవలెను.

(ఇక్కడే మరొక్క విషయాన్ని ప్రస్తావనకు రావలిసి వస్తుంది. ఇంతటి విశ్వంలో మనమెంతో తలుచుకుంటే అహంకారం దూరమై కర్తవ్య పరాయణత్వం ధర్మానికి కట్టుబడే వినయ విధేయతలు సంప్రాప్తిస్తాయి ఇదే మహాసంకల్పంలోని విషయం.)తదుపరి అమ్మాయి చేతిలో గుమ్మడిపండు, గంధపుచెక్క, కొబ్బరిబొండము, మొదలగు మంగళ వస్తువులతో వరుని చేతిలో నీరు పడేటట్లుగా లక్ష్మీనారాయణప్రీత్యర్థం సాలంకృత సహిరణ్యో దక కన్యాదానం సంప్రదదే అని కన్యాదాత అనవలెను.

ఇక్కడ ఒక విషయం గ్రహించాలి. మిగిలిన దానాలు చేసినప్పుడు ఇకనుండి ఈ వస్తువు నాది కాదు అని నమమ అంటారు. కానీ కన్యాదానంవిషయంలో కన్యవస్తువు కాదు కనుక సంప్రదదే అనిమాత్రమేఅనవలెను. నమమఅనరాదు. నమమఅంటే దానం ఇచ్చిన వస్తువును ఇకనుండి దానం చేసిన వానికిచెందదు. తరువాత నుండి పురుడు ఇతర విషయాలు కన్యాదాత కూడా చూసుకుంటాడు కనుక నమమ అనరాదు. ఈ కన్యాదానంపూర్తయిన తరువాత వరునకు బంగారుఉంగరము అనగా భటువుపెట్టి కుడిచేయిని పట్టుకుని కన్యాదాత వరునితో **" ధర్మే చ, అర్థే చ, కామే చ ఇయం నాతి చరితవ్యా"** అని కన్యాదాత అంటాడు. **"నాతి చరామి"** అని వరుడు అంటా డు. ఇలా 3 సార్లు చేయిస్తారు.

వీటి వివరం చూద్దాం.

ధర్మంఅనగా వివాహంతరువాత ఇద్దరూ తమజీవితంలో ఇంటికి వచ్చినవారిని, పురోహితులను, బ్రాహ్మణులను, బంధువులను,మిత్రులను,అతిథులను, యాచనకు వచ్చినవారిని ఇలాఎందరినో ఆదరించవలసి వస్తుంది. అలా ఆదరించుటనే ధర్మము అంటారు. అంతేనా హోమాది క్రతువుల యందు పాల్గొనుట, చేయుటను ధర్మముఅంటారు. సన్యాసులను, బ్రహ్మచారులను(చదువును అభ్యసించేవారు), వానప్రస్థులను ఆదరించవలెను.ఇలా ఎన్నిటినో మనశక్తిని అనుసరించి ధర్మములను ఆచరించవలెను. ధర్మం గురించి చెప్పాలంటే చాలానేఉన్నది. అనేక పురాణాల ద్వారా తెలుసుకొనుట మేలు.

అర్థం ఆర్థిక వ్యవహారాలు అనగా ధన సంపాదన, పూర్వంలో పురుషుడుఒక్కడే ధనాన్ని సంపాదించే వారు దానిని భార్యదాచి ఏపని చేయాలన్నా భార్య భర్తతో చర్చించి ఖర్చును పెట్టడము జరిగేది.వృధాగా ఖర్చుండేది కాదు. కానీ నేటితరములో భర్తతోపాటు భార్యకూడా ఉద్యోగముచేస్తోంది కనుక ఇద్దరి సంపాదననూ ఒక్కచోట చేర్చి దానిని సక్రమంగాసద్వినియోగంచేసుకోవాలి.

మనకు వచ్చిన దానిలో 10 వంతు దాన ధర్మములకు ఉపయోగించాలి. పరులకు సహాయము అందించాలి. ఇలా ధర్మయుక్తముగా ఆర్థిక వ్యవహారాలను అనుసరించాలి. ఇంకనూ విశేషాలు కలవు.

కామం అనగాకోరిక అనిఅర్థం.ఈ కోరికధర్మబద్ధమై ఉండవలెను.అంటే భార్యాభర్త ఇరువురు, పరస్పరం సంప్రదించుకుని ధర్మబద్ధమైనసంతానం కలగడంకోసం, ఆ కలిగినసంతానము వలన వంశాభివృద్ధి జరగడంకోసం,ముఖ్యంగా పితృదేవతలఋణం తీర్చుకోవడంకోసం, చక్కని సంతానము కోసం, మంచి సమయమునందు సంసారేచ్ఛను సాగించుటనుకామము అంటారు.

ఈ పైమూడంటియందు అతిగా ప్రవర్తించకుండా మితముగా చరించుటకోసం ఈ కన్యను దానం చేస్తున్నానని కన్యాదాత అంటాడు.అప్పుడు వరుడు అయ్యామామగారు ఈ మూడింటియందు అతిగా చరించకుండా మేము ఇరువురము కూడా ధర్మ,అర్ధ,కామములను ఆచరిస్తామనిఅంటారు.

కన్యాదాన సమయంలో ఈ క్రింది శ్లోకమును చెబుతారు. **"కన్యాం సాలంకృతాం సాధ్వీం సుశిలాయానుమోదిని । ప్రయతోహం ప్రయచ్ఛామి ధర్మ కామార్థ సిద్ధయే"**

"విశ్వంభరః పంచభూతాః సాక్షిణ్యా సర్వ దేవతాః ।
కన్యా మిమాం ప్రదాస్యామి పితౄణాం తారణాయ చ''

అనగాశీలమేఅలంకారముగా కిలిగినది,మంచి గుణములు కలిగినటువంటిది,ధర్మ,అర్థ,కామముల యందు మంచి ఆలోచన కలిగినది అగుకన్యను నీకు దానంచేస్తున్నాను అనిఅర్థం. భూమి ఆకాశము, అగ్ని,వాయువు,నీరు అనేపంచభూతములు,సర్వ దేవతలసాక్షిగా,పితృదేవతలు తరించడంకోసం ఈ కన్యను నీకు దానం చేస్తున్నాను అని కన్యాదాత అంటాడు.ఈ విధంగా కన్యాదానం సాగుతుంది.ఈ కన్యాదాన సమయంలో వధువు తోపాటు,గోదానం,భూదానం,వస్తుదానం వరునకు చేయమని శాస్త్ర నిర్ణయము. ప్రస్తుతము ఆచరణలో లేదు.

కొందరికి సుముహూర్తము తరువాత కన్యాదానము ఉన్నది.

10. సుముహూర్తం : దీనినే శుభముహూర్తమని,శుభమైనకాలమని అంటారు.

ఈ క్రియలో దధి(పెరుగు), మధు(తేనె), ఘృతం(నేయి), గుడము (బెల్లం), గోరోచనం, జీలకర్ర, పసుపు మొదలైన మంగళ ద్రవ్య ములచే వనమూలికలచే తయారుచేయబడిన ముద్దను వధూవరులు ఇరువురుపురోహితులు వేదపఠనముచేస్తూఉండగా మంగళవాయిద్యములు మ్రోగుచూండగా, కుటుంబసభ్యులు ఆనందంతో పరవశిస్తూంటే, పెళ్ళికివచ్చిన బంధుమిత్రులు ఆసక్తితో చూస్తుండగా పైనుండే పితృ,సకలదేవతలు ఆశీర్వాదసాక్షిగా, ఇరువురి మధ్యలో అంతర్ధాన పటము (తెర) ఉండగా ఇష్టదేవతాధ్యానమును చేస్తూ ఒకరిశిరస్సుపైన ఒకరుపైన చెప్పుకున్న ముద్దను(జీలకర్ర-బెల్లము) పెట్టుకుంటారు.

తదుపరి చేతులు అలాఉండగానే వరుడువధువుయొక్క కనుబొమల మధ్యభాగాన్ని చూస్తాడు, అలాగే వధువు కూడా వరుని యొక్క కనుబొమల మధ్యభాగాన్ని చూస్తుంది.ఇదే శుభముహూర్తము, సుముహూర్తము.

అప్పుడు వరుడు వరుణుడు,బృహస్పతి,ఇంద్రుడు,అగ్ని దేవ తలను స్మరించి క్షేమము,శాంతి, అభివృద్ధి కలగాలని చెప్పవలెను. నేను ఈ కన్యను చూసిన ముహూర్తముసుముహూర్తము అగుగాక అని అంటే పెళ్ళికివచ్చిన పెద్దలుఈ ముహూర్తము మంగళప్రదమగుగాక అని అంటూ నిండు మనస్సుతో దీవించవలెను.ఈ ముహూర్త సమయంలో బ్రాహ్మణులు

"ధ్రువంతే రాజా వరుణో ధ్రువం దేవో బృహస్పతిః

ధ్రువం త ఇంద్రశ్చాగ్నిశ్చ రాష్ట్రం ధారయతం ధ్రువమ్"

అని చెప్పెదరు. అనగా ఈ వివాహ జీవితమనే రాష్ట్రమును స్థిరమైన దానినిగా వరుణుడు,బృహస్పతి, ఇంద్రుడు,అగ్ని కాపాడును గాక, వృత్రాసురుని చంపివచ్చిన ఇంద్రునివలె స్థిరముగా మీ జీవితమును పాలింపుము అనిచెబుతారు. తరువాత తెరనుతీయవలెను.

అథ సమంజనమ్ - వధూవరౌ సమంజయతి అని కన్యా దాత అంటాడు.అనగా ఇప్పటి వరకూ అబ్బాయి అమ్మాయి ఒకరి నొకరు చూసుకుని ఉండలేదు కనుక సజంజసమేనా అని. అప్పుడు వరుడు విశ్వేదేవతలు, పవిత్రోదకాలు, వాయువు, బ్రహ్మ మనమనస్సును ఎల్లప్పుడూ స్నేహముతో ఉండునట్టు చేయును గాక ! సరస్వతి మనమెల్లప్పుడూ అనుకూలముగా మాట్లాడుకొనునట్టు చూచునుగాక !అని చెప్పును. మరల వరుడు ఓకన్యకానీవు సౌమ్యదృష్టి గలదానవై పతిని హింసింపని దానవికమ్ము నాకును నా సోదరులకు నాకుటుంబమునకు సుఖకారకురాలవు అగుము.మంచి వర్చస్సు,మనస్సు కలిగి జీవసంతతిని ఇమ్ము, మాపశుసంపదలకు అభివృద్ధినికలిగించు అని వరుడు అంటాడు. ప్రస్తుతము వివాహానికిముందే చూసుకుంటున్నారుకనుక పై విషయాన్ని అడగనవసరము లేదు. మరియు తెర కూడాఅవసరం లేదు. ఇదిఒకసారి పెద్దలుఆలోచించాలి.

బండి కాడి : వధూవరులు ఇద్దరూ మాంగళ్యపూజకు సిద్దమైన తరువాత దర్భలతో గాజువలె అల్లి దానిని అమ్మాయి శిరస్సు మీద పెట్టి బండికాడిని అమ్మాయి శిరస్సుపై మీదగానుంచి దానికన్నములో బంగారు వస్తువును ఉంచి ఉదకముచే అమ్మాయికి ఛిద్రాభిషేకము చేయించవలెను. దీనివలన అమ్మాయికి దేహసంబంధమైన రోగములుపోతాయి.దానికి ఉదాహరణగా బొల్లిగలఅపాలా అనే కన్య ఎంతకాలము నకో వివాహము కాక చింతించి ప్రాణత్యాగం చేయుటకు నదిలోదూకగా

ప్రవాహ వేగమునకు దూరముగా పోయెను.దైవ వశమున సోమలత ఒకటి ఆమె నోటివద్దకురాగా పండ్లతో నమిలి ఆ రసమును ఇంద్రుడిని ఉద్దేశించి ఉమ్మివేసెను.ఇంద్రుడు ఆ రసమును గ్రహించి తన రథము ఇరుసుకాడి రంధ్రమునుండి జలమును ఆమె మీద పోయగా ఆమె రోగము నశించినది.ఇది ఈ కార్యము బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులకు మాత్రమే ఉన్నది.మిగిలిన వారికి ఎందుకు లేదో అర్ధంకావడంలేదు.

11. మంగళసూత్రధారణ- యోక్త్ర ధారణ : వధూవరులిరువురి చేత సంకల్పము చేయిం చి "మమ పరమాయు ష్యాభివృద్ధ్యర్థం, సుఖేన శతవర్ష జీవన సిద్ధ్యర్థం" మాంగల్య ప్రీత్యర్థం మాంగల్య పూజాం కరిష్యే॥ అని చెప్పించి, మాంగల్య పూజను చేయిస్తారు. తదుపరి సువాసినీ స్త్రీలకు ఆ సూత్రములను స్పర్శింపజేసి

మాంగల్యం తంతు నానేన మమ జీవన హేతునా ।

కంఠే బధ్నామి శుభగే సం(త్వం)జీవ శరదాం శతాం ॥

హేమకం మణి సంయుక్తం హరిద్రా లేపితం శుభం ।

ఇదం సూత్రం త్వయాధార్యం సంజీవ శరదాం శతాం ॥

అని సూత్రధారణ చేయిస్తారు. నా జీవనానికి హేతువైన ఈ సూత్రం నీకంఠాన్ని అలంకరిస్తున్నాను.

నువ్వునూరేళ్లుజీవించు అనిభావము. సూత్రము అనగా త్రాడుఅనిఅర్థం. మనము బంగారముతో చేయించే బిళ్లకాదు. శుభమును ఇచ్చే సూత్రము కనుక మంగల సూత్రము అయింది. ఇక త్రాడుకు కట్టు బంగారు బిళ్లను స్ఫోటము అంటారు. దీనినే శతమానము,పుస్తె అంటారు. వివాహములో శతృవును అంతర్హితునిచేయు తలంపుతో స్ఫోటము మంగళసూత్రములకు మధ్యలో గ్రుచ్చుతారు.సువర్ణమును ధరించి నూరువత్సరములు జీవించవలెనని భావము. ఇది భర్త జీవించినంతకాలం స్త్రీ ధరించి ఉండవలెను. ఈ క్రియను మూడుముళ్ల బంధము అంటారు.

యోక్త్ర బంధనము యోక్త్ర మనగా దర్భలతో పేనిన నడికట్టు అని అర్థము.మాంగల్య ధారణ తదుపరి వరునిచే అమ్మాయి నడుముకు కడతారు. దీనివలన గర్భ సంబంధమైన దోషములు తొలగి సత్సంతానము కలుగును. స్త్రీ గర్భమును ధరించి నప్పుడు రాక్షస లక్షణములు గర్భంలోనికి ప్రవేశించుట జరుగును. అందుచే ముందుగా వివాహ సమయంలోనే ఈ క్రియను జరుపుతారు.

ఈ కార్యము బ్రాహ్మణ,క్షత్రియ,వైశ్యులకు మాత్రమేఉన్నది. మిగిలినవారికి ఎందుకులేదో అర్థం కావడంలేదు.

12. తలంబ్రాలు : పాలు,పసుపుకలిపిన నీటిలో కడిగి ఆరబెట్టిన బియ్యమును ఒకరిశిరస్సుపై ఒకరుపోసుకుంటారు. తలపైనుండి పోయు బియ్యమునకుతలంబ్రాలని పేరు. అంబరము అనగా ఆకాశము అందు నుండి పడే నక్షత్రముల సమూహమే బియ్యము రూపము. వధూ వరుల దోసిటలో మంత్రపూర్వ కముగా పాలు,నేయి వేసి బియ్యమును పోసి ఆయా దోసిలిపై ఉదక సహితమగు కలశ మును ఉంచి దానమియ్యదగిన పదార్థము సమృద్ధిగా నుండుగాక, పుణ్యము,శాంతి,పుష్టి,తుష్టి కలుగు గాక అని అనేక మంత్ర ములను పఠింతురు.నేను ఈ స్త్రీయందు, ఈ స్త్రీ నాయందు, తృప్తి గలది యగునట్లు దేవతలు శక్తులను అనుగ్రహించు గాక ! నాకు పశు,యజ్ఞ కామ సమృద్ధి కలుగును గాక! అని వధూవరులు శిరస్సుపై పోసుకుంటారు. ఈ క్రియవలన నాశనములేనిసుఖము, సంపద లభించును.

13. బ్రహ్మముడులు : బ్రహ్మఅనగా పురోహితుడు,దంపతుల బట్టలకొంగులనుముడివేయును. గతంలో విడిన దంపతులను కలుపుటకు బ్రహ్మచే చేయబడినవిధానము. హోమ సమయమున దంపతులువిడిగా ఉండకూడదు అందుచే బ్రహ్మముడిని వేస్తారు. కలిసి యజ్ఞమునుఆచరించాలి. అప్పుడే వివాహహోమమునకు ప్రాధాన్యత.

14. మాలాధారణ : పుష్పములు, కర్పూర దండలను ఒకరికి ఒకరు ప్రీతి కొరకు ధరిస్తారు. మాలా ధారణ వలన శారీరక శ్రమ తొలగును. దీనినే స్వయంవరమని అంటారు.

15. అగ్నికార్యం : ప్రధాన హోమము వరుడువధువు కుడిచేయిపట్టుకుని అగ్నిసమీపమునకు దీసుకునివచ్చినిట్లు చెప్పును.

ఓ కన్యకా ! ఆదిత్యుడు నీచేతులు పట్టుకొని ఇక్కడనుండి అగ్ని సన్నిధికి తీసుకునివచ్చుగాక. హోమాదికము పూర్తిచేసి బండిమీద మా ఇంటికి తీసుకుని వెళ్ళెదను.నీవు మా ఇంటికి ఆధిపత్యము వహించుము అని చెబుతాడు. కన్యపుట్టగానే చంద్రుడు కొంతకాలము,గంధర్వుడు కొంత కాలము, అగ్ని కొంతకాలము కన్యను కాపాడుచుండును. కావున కన్యకు వారు భర్తలుగా భావింపబడుదురు. వారిని హోమము వలన సంతృప్తిపరచి వారివలన తాను ఈ కన్యనుపొంది మనుష్యుడుపతి అగును.అందుచే చంద్రుడు మొదటి భర్త,గంధర్వుడుద్వితీయభర్త,అగ్నిమూడవభర్త, మనుష్యుడ నైననేను (వరుడు) నాలుగవ వాడను. చంద్రుడు నిన్ను గంధర్వునకు ఇచ్చెను,గంధర్వుడు అగ్నికి ఇచ్చెను,అగ్ని నిన్ను,ధనమును,పుత్రులను నాకు ఇచ్చుగాక అని హోమము చేయవలెను. దీర్ఘాయువు,భావబంధము ఏర్పడుటకు అనేక విధములైన కోరికలు తీరుటకు అగ్ని మొదలైన దేవతలు అనుగ్రహించుటకు మంత్రపూర్వకముగా ఆయా దేవతలకు హోమము చేయుటయే ప్రధానహోమము.

16. లాజహోమము : వధువుయొక్క దోసిలియందు ఆమె సోదరుడు 2సార్లు పేలాలు ఉంచి మంత్రయుక్తముగా వధువుచే హోమము చేయించవలెను.ఈ క్రియవలన భర్తకు దీర్ఘాయుష్షు కలుగును. ఇక్కడే నల్లపూసలు దీర్ఘాయువు కొరకు అమ్మాయికి కట్టిస్తారు.చుట్లు ఇక్కడే కాళ్లకు అలంకరిస్తారు.

17. పాణిగ్రహణము : వధువుయొక్క కుడిచేతిని పట్టుకొనుము,ఇదియే పాణి ిగ్రహణము.పాణి అనగా చేయి,గ్రహణము అంటే పట్టుకొనుట అని అర్థము. ఓ కన్యకా! నీ హస్తమును పట్టుకొను చున్నాను. ఎందుకనగా మంచి సంతతిని పొందుటకు.భగుడు, అర్యముడు, సవిత అను దేవతలు గృహస్థ ధర్మమును నడిపించుటకై నిన్ను నాకు ఇచ్చిరి.అనగా ముసలితనము వచ్చినను కూడా విడిపోవక కలసి ఉందుము.భగాది దేవతలు పూర్వము వివాహము చేసుకుని గృహస్థ ధర్మమును పొందినారు.ఆ దేవతలలో అగ్ని మొదటి వాడు. వారు నడిపించిన గృహస్థ ధర్మములకు నిన్ను నాకు ఇచ్చిరి.అందుచే నీ చేయి పట్టుకొనుచున్నాను.అన్నసమృద్ధి కల దానవు.వాయువు నిన్ను నాయందు మనస్సుగలదానిగా చేయు ను,అందుచే నీ చేయి పట్టుకొనుచున్నాను.

18. సప్తపది : సప్తపది వివాహములో అతి ముఖ్యమైన ఘట్టము.ఇది జరిగితేగాని వివాహము పూర్తికాదు. వధూవరులకు భార్యత్వ,పతిత్వములు సప్తపదివలనేకలుగును. ఈ సప్తపదితో వధువు యొక్క ఇంటిపేరుమారి తన భర్త ఇంటిపేరువచ్చును. అందుకే వివాహవిధిలో ఎన్నికార్యములు చేసినను అగ్నిసాక్షిగా సప్తపదిచేయవలెను,అప్పుడే వివాహక్రియకు అర్థం,పరమార్థం కలుగుతుంది.అగ్ని లేని వివాహముదారము లేనిమాలవంటిది. సప్తపది అనగా వరుడు కన్యకను ఏడుఅడుగులు నడిపించుచు తన కోరికలు ఏడు వాక్యములతో తెలుపును.

తరువాతకన్యతో తన సఖ్యము తెలిపి ఆమె సఖ్యమును తాను సంపాదించును.జన్మాంతమేకాక జన్మజన్మాంతముల వరకు సఖ్యమును కుదుర్చుకొనిన ఈ సప్తపది అనుసరించియే సఖ్యమునకు పర్యాయముగా సాప్తపదీనము అను పదము ఏర్పడినది.ఇందు గృహస్థు కావలసిన విషయములను దంపతుల సఖ్యము వారి ముఖ్య ఉద్దేశ్యములను గ్రహింపబడినది. ఈక్రియ వివాహసిద్ధికి పరమావధి. ఒక పళ్ళెములోగాని లేదా జాకట్టుబట్టను వేసి అందులోబియ్యమును పోసి అగ్నికి ఉత్తరం వైపున పెట్టవలెను. అందు పసుపుకొమ్ములు లేక పోకచెక్కలు ఏడింటినివరుసగాపేర్చవలెను.వధువు యొక్క

కుడికాలి బ్రొటనవేలికి దర్భలతో అల్లబడినతాడును తగిలించి ఒక్కొక్క అడుగు మంత్ర సహితముగా చేయిస్తాడు.ఆ వివరాలను చూద్దాం:

1వ అడుగు- ఏకమిషే విష్ణుస్త్వాన్వేతు :

అన్న సమృద్ధి కలుగుటకై విష్ణువు నిన్ను అనుసరించుగాక.

2వ అడుగు- ద్వే ఊర్జే విష్ణుస్త్వాన్వేతు : బలము కలుగుటకై విష్ణువు నిన్ను అనుసరించుగాక.

3వ అడుగు- త్రీణివ్రతాయ విష్ణుస్త్వాన్వేతు: కర్మ(వ్రతము) సమృద్ధి కలుగుటకై విష్ణువునిన్ను అనుసరించుగాక.

4వ అడుగు- చత్వారి మాయో బవాయ విష్ణుస్త్వాన్వేతు : సుఖము కలుగుటకై విష్ణువు నిన్ను అనుసరించుగాక.

5వ అడుగు- పంచ పశుభ్యో విష్ణుస్త్వాన్వేతు : పశుసమృద్ధి కలుగుటకై విష్ణువు నిన్ను అనుసరించుగాక.

6వ అడుగు- షడృతుభ్యో విష్ణుస్త్వాన్వేతు : ఋతువుల అనుకూలత కలుగుటకై విష్ణువునిన్ను అనుసరించుగాక.

7వ అడుగు- సప్తసప్తభ్యో హెూత్రాభ్యో విష్ణుస్త్వాన్వేతు : సప్తహెూత్రలు లభించుటకై అనగా హెూతా,ప్రశాస్త, బ్రహ్మణా ఛ్ఛంస,పోత,నేష్ట,ఆచ్ఛావక, అగ్నేంద్ర అను సప్త హెూత్రులను సోమయాగమున వీరు తప్పక ఉండ వలెను గాన యజ్ఞము చేయించుటకు ముఖ్యలగు ఋత్వికులు లభించుటకై విష్ణువు నిన్ను అనుసరించుగాక అంటూ వరుడువధువును నడిపించవలెను.

నాతో ఏడుఅడుగులు నడిచిన నీవునాకు సఖివైతివి.నీసఖ్యమును నేనుపొందితిని.మనం పరస్పరము స్నేహము నుండి విడిపోవలదు.అన్నికార్యములను ఉపాయముచే చేయుటకు సంకల్పితం చేసుకొందము.మంచిమనస్సు కలవారమై అన్నబలమునుకలసిఅనుభవింపగలవారమై కలుసుకొంటిమి.

నీవు ఋగ్వేదమువంటి దానవు,నేను సామవేదమువంటివాడను. నీవుభూమి నేనుఆకాశము. నేనురేతస్సు నీవు ఆ రేతస్సునుభరించదానవు. నేను మనస్సు నీవు వాక్కు.

ఇలా అనుకూల్యము కలుగుగాక,పుత్రుడిని,ఐశ్వర్యమును పొందుటకు నాతో రమ్ము అనివరుడు అంటాడు.

తదుపరి అగ్నికిప్రదక్షిణముచేసి ప్రార్థనచేయవలెను.అగ్నిసాక్షిగా వివాహంఅనేమాటకు ఇదియే మూల సూత్రం. కొందరు అగ్నిహెూత్రము చేయుటలేదు. చేయించుటలేదు. మాకులేదండి అని కొందరంటారు.యదార్థమునకు అన్నీఉన్నవే. మనముమానేశాంఅంతే. వివాహంపగలయితే సూర్యదర్శ నము, రాత్రయితే నక్షత్ర (అరుంధతీ) దర్శనముచేయుటఆచారము.

19. అప్పగింతలు : పెండ్లికుమారునకు అతనితల్లిదండ్రులకు, ఆ కుటుంబములోని వారికి అమ్మాయిని అప్పగిస్తారు. అప్పుడు అష్టవర్షాభవేత్కన్యా అనిచెబుతూ ఈకన్యను మీఇంటఉండి సత్సంతానము కలుగుటకొరకు మీకు సేవచేయుటకు ఇస్తున్నాను, కనుక స్నేహముగా చూసుకొనండి అనిఅప్పగిస్తారు.ప్రాంతీయ ఆచారమును బట్టి ఈ క్రియ కొందరికి ఉన్నది కొందరికి లేదు.ఉత్తరాదివారు ఈ క్రియను చాలా వేడుకగా చేస్తారు.

20.ఆశీర్వచనము: కన్యాదాతలను,వధూవరులను పీటలపై కూర్చోపెట్టి పండితులు శుభంకలగాలని అనేకమంత్రములు చదువుతూ ఆశీర్వదిస్తారు.ఇది అందరకుశుభమును ప్రసాదించును. తదుపరిపండితులను సన్మానించి దక్షిణతాంబూలాదులను ఇచ్చి సంతృప్తిపరచవలెను.పండితుల ఆశీర్వాదములు పొంద వలెను.

21. మంగళహారతి : కన్యాదాతలను, వధూవరులను ఇరువురకు తోబుట్టువులు లేక ముత్తైదువలు దీపహారతిని ఇస్తారు. ఇదియే మంగళహారతి. ఈ క్రియతో వివాహకార్యము సంపూర్తిఅగును.

22. ఇతర విషయాలు : 1. పెండ్లి చూపులు అనేవి పెద్దల మధ్యన మాత్రమే జరుగుతుంది. అనగా అమ్మాయిని అబ్బాయి తరపువారు,అబ్బాయిని అమ్మాయి తరపువారుచూస్తారు.

అబ్బాయి - అమ్మాయికి చూపులు లేవు.

2. నిశ్చితార్థము పెద్దల మధ్యన జరిగే క్రియ మాత్రమే.నిశ్చితార్థంనాడు దండలు మార్చుట,ఒకే డ్రింకులో 2 స్ట్రాలువేసి త్రాగించుట చేయరాదు.

3. ముహూర్తమునిర్ణయానికి యజమానులే పురోహితునిఇంటికివెళ్లవలెను.మనఇంటికి పురోహితులనురప్పించి ముహూర్తమునిర్ణయించరాదు. ప్రస్తుతముపురోహితుని ఇంటికి రమ్మని అంటున్నారు అలాపెట్టించుకున్న ముహూర్తము శుభమును ఇవ్వదు.

4. సమయానికి తయారవకుండా ఆలస్యముచేసి తరువాత పురోహితులపై మన తప్పును రుద్దరాదు.

5. హంగులు ఆర్భాటాలకు చేసే వివాహం సత్ఫలితాలనుఇవ్వదు.

6. పూజచేసే వధూవరులకు ఇలా చూడండి అలా చూడండి అని ఫొటో గ్రాఫర్లు మధ్యలో అడ్డు రాకూడదు. అలా చేస్తే ఆ పాపం మనకే తగులుతుంది.

7. సన్నాయి మంగళకరము,శబ్దముశుభమును ఇస్తుంది. బ్యాండుఅనర్ధదాయకం,శబ్దము కాలుష్యాన్ని యిస్తుంది.

8. కన్యాదాత పట్టువస్త్రములు పంచెకడువా ధరించి,వారిశ్రీమతి పట్టుచీర జాకెట్టు ధరించి, జుట్టు ముడి వేసుకుని కన్యాదానము చేయవలెను. ఫ్యాంటుచొక్కాలపై చేయరాదు.

9. వివాహము అయిన తరువాత ఏదైనా దేవాలయంలో నూతన వధూవరులచే దేవుని కల్యాణము చేయించుట శుభము.

10. సుమూర్తము అయిన తరువాత చేతులు తీయించి అక్షతలు వేయవలెను. చేతులు శిరముపై నుండగా అక్షతలు వేయరాదు. కారణం అక్షతలు శిరముపై పడకుండా చేతులపై పడి క్రిందకు పడిపోవును. పెద్దల ఆశీర్వాబలమునకు విఘాతము కలుగును. ఈ విషయాన్ని పురోహితులు,ఫొటో గ్రాఫర్లు, శుభమునుకోరే పెద్దలు గ్రహించుటమేలు.

11. భాసికములు కట్టుటవలన దృష్టిదోషముపోవును. తలపై వేసినఅక్షతలు క్రిందపడకుండా కొన్నిటినైనా ఆపును.

12. జీలకర్ర -బెల్లం సుముహూర్తమైన తరువాత తలపై లేకపోయినాదోషములేదు. కేవలం సుమూ ర్తము పూర్తయ్యేవరకే దానిప్రభావం తదుపరిఉండదు.

13. బొమ్మతగువు,బంతాట,బిందెలలో ఆడించుటకేవలం వినోదముమాత్రమే.శాస్త్ర ప్రమాణం కాదు.

14.అంకురార్పణ కార్యక్రమము కొందరికిమాత్రమే ఉన్నది.కొందరికి లేదు. ఇంటివద్ద వివాహ వేదిక నిర్మించి వివాహం చేస్తేనే అంకురార్పణ చేయాలి, కళ్యాణ మండపాలలో, దేవాలయాలో అవసరం లేదు.